TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 154 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.29.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## వెంటాడుతున్న భయం!

### ఉగ్రదాడులపై అనుమానాలు
### హైదరాబాద్‌లో ఉగ్రవాద మూలలు
### న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




హైదరాబాద్, అమృత్ తెలంగాణ: ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడులు జరుగుతున్నా, వాటి మూలాలు హైదరాబాద్‌లో కనిపించడం భాగ్యనగర వాసులను భయకంపితులను చేస్తోంది. సుమారు 18 ఏళ్ల కిందట హైదరాబాద్ లుంబినీ పార్క్, గోకుల్ చాట్ బాంబు దాడుల చేదు జ్ఞాపకాల మరకలు ఇంత వరకు హైదరాబాద్ ప్రజల మనసుల్లోంచి చెరగలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ హైదరాబాద్ సిటీపై ఉగ్రవాదులు విరుచుకు పడక పోయినా నాటి సంఘటన తాలూకూ భయం మాత్రం ఇంకా వెంటాడుతునే ఉంది. ఎక్కడ ఉగ్రవాదులు దాడులకు పాల్పడినా హైదరాబాద్ నగర వాసులు ఉలిక్కిడే పరిస్థితి నెలకొంది. అదే క్రమంలో చాలా ఘటనలకు కారకులైన ఉగ్రవాదుల మూలాలు ఇక్కడ ఉండడం ప్రజల భయాందోళనకు ఒక కారణం. షెల్టర్ జోన్‌గా ఉగ్రవాదులు హైదరాబాద్‌ను ఎంచుకుని ఉంటారని, అందువల్ల ప్రస్తుతానికి ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడరని భావిస్తున్నా.. ఎప్పుడు ఏ రకంగా విరుచుకు పడతారో అనే అనుమానాలు లేకపోలేదు.

ఆస్ట్రేలియా ఘటన.. హైదరాబాద్‌లో మూలాలు

ఆస్ట్రేలియాలోని సిడ్నీలోని బోండి బీచ్‌లో ఇటీవల సామూహిక కాల్పులు జరిగిన సంఘటన విదితమే. అయితే ఈ కాల్పులకు పాల్పడిన ఉగ్రవాది హైదరాబాద్‌కు చెందిన సాజిద్ అక్రమ్ అనే వ్యక్తిగా తెలంగాణ పోలీసులు గుర్తించారు. అతను 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడని పోలీసులు వెల్లడించారు. అప్పటి నుంచి ఇక్కడకు రాలేదని కూడా పోలీసులు గుర్తించారు. భారతదేశం అంతటా పెద్ద ఎత్తున దాడులకు ఆయుధాలను సరఫరా చేసే కుట్రలో భాగంగా గుజరాత్ యాంటీ-టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) హైదరాబాద్ కు చెందిన ఒక కీలక వ్యక్తిని అరెస్టు చేసింది.

మేలో ఉగ్రవాద కుట్ర భగ్నం

హైదరాబాద్‌లో మే 2025లో పేలుళ్లకు ఒక పెద్ద ఉగ్రవాద కుట్ర జరిగినట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కౌంటర్-ఇంటెలిజెన్స్ సెల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ ద్వారా తెలుసుకున్నారు. అయితే ఉగ్రదాడి కుట్రను పోలీసులు భగ్నం చేశారు. సౌదీ అరేబియాలో ఐఎస్ఐఎస్ మాడ్యూల్‌తో సంబంధాలున్నాయని భావిస్తున్న ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్‌లో మే 2025లో పేలుళ్లకు ఒక పెద్ద ఉగ్రవాద కుట్ర జరిగినట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కౌంటర్-ఇంటెలిజెన్స్ సెల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ ద్వారా తెలుసుకున్నారు. అయితే ఉగ్రదాడి కుట్రను పోలీసులు భగ్నం చేశారు. సౌదీ అరేబియాలో ఐఎస్ఐఎస్ మాడ్యూల్‌తో సంబంధాలున్నాయని భావిస్తున్న ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో

మహానగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. నగర ప్రజలందరూ రోడ్లపై, పార్కుల్లో, పబ్‌లు, బార్లలో ఉంటారు. అయితే ఎప్పుడైనా ఉగ్రవాదులు జనాలు ఎక్కువ ఉన్న చోట టార్గెట్ చేస్తుంటారు. అలాగే న్యూఇయర్ సందడిలాంటి సామూహిక వేడుకలను వేదికగా తీసుకుంటుంటారు. కాబట్టి నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. పోలీసులతో పాటు ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఉగ్రవాదులు షెల్టర్ జోన్ లో కూడా ఎప్పుడూ నిశ్శబ్ధంగా ఉంటారని నమ్మడానికి లేదు. వారు అక్కణ్ణుంచి మకాం మార్చేట్టయితే, ఆ ప్రదేశాన్ని అల్లకల్లోలం చేసి జారుకుంటారు.

ప్రజల బాధ్యత..అనుమానాస్పదంగా కనిపించే ఏ వస్తువులను, బ్యాగులనూ మనకెందుకులే అని వదిలేయకుండా, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అలాగే అనుమానాస్పదంగా సంచరించే అపరిచిత వ్యక్తుల కదలికలపైనా ఓ కన్నేసి ఉంచాలి. వారు ధరించిన దుస్తులనూ, వారి చేతుల్లో ఉండే బ్యాగుల్లాంటి వాటినీ ఓసారి పరిశీలించాలి. ఎందుకంటే వారి దుస్తుల్లో, బ్యాగుల్లో ఆయుధాలున్నట్టయితే వారి కదలికల్లోనే తెలిసిపోతుంది. పోలీసులకైనా సమాచారం అందించవచ్చు, లేదా పరిసరాల్లోని ప్రజలకైనా తెలియజేయాలి. అందువల్ల మరింతమందిని అప్రమత్తం చేసినట్టవుతుంది.

## అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. రేపటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తమిళ సూపర్‌స్టార్ విజయ్ సంచలన ప్రకటన



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తమిళ సూపర్‌స్టార్, 'దళపతి' విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన 'జన నాయగన్' చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 30-33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను'' అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. "నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు" అని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జన నాయగన్' తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది. విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఈ ప్రకటనతో ఆయన పూర్తి సమయం రాజకీయ నేతగా మారనుండటం తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

## రాబందుల పాలనలో పాలమూరుకు అన్యాయం..

### తిట్ల పురాణం ఆపి హామీలు అమలు చెయ్
### సీఎంకు కేటీఆర్ కౌంటర్.
### గ్రామ కథానాయకులుగా సర్పంచులు..
### 2028లో కేసీఆర్ మళ్ళీ సీఎం!




నాగర్‌కర్నూల్ , అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ పాలన రాబందుల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రజావ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీని, పార్టీ అధినేత కేసీఆర్‌ను దూషించడమే ముఖ్యమంత్రి పని అయిందని మండిపడ్డారు.

తన స్వంత జిల్లా అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఇప్పటివరకు 10 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేకపోయారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ నిలదీశారు.

ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పార్టీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మరీ జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు.

పాలమూరుపై పగ.. ఎత్తిపోతలపై నిర్లక్ష్యం

ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పాలన రాబందుల పాలనగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలమూరు జిల్లాపై పగ ఉందని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన సొంత జిల్లాకు చెందిన 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయడం లేదని కేటీఆర్ నిలదీశారు.

బీఆర్ఎస్ హయాంలోనే రూ. 28 వేల కోట్లు ఖర్చు చేసి 90 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయలేక ఈ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. కాలువల పనులు చేయకుండా, ఉన్న టెండర్లను రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి మెప్పు కోసం మన నీళ్ల విషయంలో రాజీ పడుతున్నారని ధ్వజమెత్తారు.

కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు

ముఖ్యమంత్రికి పరిపాలన కంటే కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడమే ప్రధాన పనిగా మారిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రోజురోజుకూ అసహనానికి లోనవుతున్నారు. ఆయన భార్య గీతమ్మకు ఫోన్ చేసి, ఆయన్ని ఇంట్లో కట్టేయమని, ఎవరినీ కరవకుండా చూడమని సరదాగా చెప్పాను అంటూ చెలోక్తులు విసిరారు. పండబెట్టి తొక్కుతా వంటి భాష ముఖ్యమంత్రికి తగదని, తిట్ల పురాణం ఆపి ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఓటమికి కారణం ఐక్యత లేకపోవడమే

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఓటమికి గల కారణాలను కేటీఆర్ విశ్లేషించారు. మనం గెలుస్తామన్న ధీమాతో దుప్పటి కప్పుకుని పడుకోవడం, మన మధ్య ఐక్యత లేకపోవడం వల్లే ఓడిపోయాం. కాంగ్రెస్ వాళ్లు అడ్డమైన హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు. రాబోయే మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల్లో ఆ పొరపాటు జరగకూడదని, సర్పంచుల ఎన్నికల్లో చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ-కాంగ్రెస్ చీకటి దొంగలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని.. వారు చీకటి దొంగలు అని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను బీజేపీ ప్రశ్నించకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారిలా మారి, భూముల కేటాయింపుల్లో రూ. 5 లక్షల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు.

2028లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే!

రాబోయే కాలంలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ జోష్యం చెప్పారు. గ్రామాలే పార్టీకి పట్టుకొమ్మలని, సర్పంచ్లే గ్రామ కథానాయకులుగా మారి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అభ్యర్థి ఎవరనేది ముఖ్యం కాదని, కారు గుర్తును చూసి కేసీఆర్ కోసం ఓటు వేయాలని కోరారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఉయ్యాలవాడ నుండి పార్టీ కార్యాలయం వరకు భారీ ఎత్తున వాహన ర్యాలీ నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి శుభవార్త చెప్పిన మంత్రి..



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సామాన్యుడికి నిజమైన భద్రత దొరుకుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడ్డ పేదలకు ఇప్పుడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా సొంతింటి కల కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గూడు లేని పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి మంత్రి కొన్ని ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇప్పటికే మొదటి విడత కింద అర్హులకు ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కాగా.. రాబోయే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించబోతోందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ? పేదల ఆత్మగౌరవం కోసం నిర్మించే ఇళ్ల విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు చేరేలా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.

# . పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసంజిల్లా కలెక్టర్ రాజర్షి షా







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిది  సామాజిక మాధ్యమాలకు పరిమితం కాకుండా పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.  మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పార్క్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పుస్తక పఠనం చేశారు.  ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలు మనిషికి నిజమైన నేస్తాలు. అవి ప్రపంచాన్ని పరిచయం చేయడమే కాక వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రస్తుత జీవనశైలిలో పుస్తక పఠనానికి దూరమవుతున్న తరుణంలో ఆ అలవాటును తిరిగి పెంపొందించడమే మరో గ్రంథాలయ ఉద్యమం లక్ష్యం అని అన్నారు. పార్కులు కేవలం వాకింగ్, వ్యాయామానికి మాత్రమే కాకుండా విజ్ఞాన కేంద్రాలుగా చర్చా వేదికలుగా మారాలనే ఉద్దేశంతోనే పార్క్ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రతి ఆదివారం కుటుంబంతో కలిసి పార్కుకు వచ్చి ప్రకృతి ఒడిలో పుస్తక పఠనం చేయాలని నగరవాసులను కోరారు. సెల్‌ఫోన్‌ల నుంచి పిల్లలను దూరంగా ఉంచి చదవడం, రాయడం, పుస్తక పఠనం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అక్షరాస్యత పెరగడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్?2047 'రైజింగ్ తెలంగాణ' సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పార్క్ గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, మ్యాగజైన్స్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని, త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే నార్నూర్, గాడిగూడ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇలాంటి ప్రశాంత వాతావరణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.  ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు తమ రచనలను వినిపించగా, విద్యార్థులు, సాహితీ ప్రియులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా అధికారులు, కవులు కలెక్టర్, అదనపు కలెక్టర్, శిక్షణ కలెక్టర్‌లను శాలువాలతో సత్కరించి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డివైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, పాఠకులు అశోక్, ఆశన్న, రాజవర్ధన్, మురళీధర్, ప్రముఖ కవులు, రచయితలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ రాజార్షి షా.



కలెక్టర్ అదిలాబాద్ రాజార్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి  జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దడం, వారికి మెరుగైన భవిష్యత్తును అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ శిక్షణలో  , ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి కీలకమైన కోర్సులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 30 రోజుల పాటు ఇంటెన్సివ్ శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి, అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత శిక్షణలో ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లేదా  వెంటనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు  ప్రాంతీయ కేంద్రం, సెల్- 9502786438 సంప్రదించాలని కోరారు.

# గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి:  సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు సూచించారు. ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ లో మహాత్మ జ్యోతి బాపూలే విద్యాలయం విద్యార్థులు వైష్ణవి, రానుష రూపొందించిన మల్టీపర్పస్ అగ్రికల్చరల్ మెషిన్ ప్రాజెక్టును ప్రదర్శించిన సందర్భంగా, ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వారిని శాలువాలతో సన్మానించారు.  ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొనడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి అవార్డు 2023-24కు మల్టీపర్పస్ అగ్రికల్చరల్ మెషిన్ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఒకే యంత్రంతో పలు వ్యవసాయ పనులు చేయగలిగే విధంగా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేయడం ప్రశంసనీయమని, రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సదస్సులో వారు నేర్చుకున్న అంశాలు, పొందిన అనుభవాలను కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చదువుతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షించారు. జిల్లా తరఫున వెళ్లిన విద్యార్థులు సమ్మిట్‌లో చురుకుగా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, సంబంధిత శాఖల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.  ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, మహాత్మ జ్యోతి బాపూలే విద్యాలయం ప్రిన్సిపాల్ కీర్తి, ఉపాధ్యాయులు సుజాత, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కూతురూ  అనారోగ్యంతో మృతి

సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి మంత్రులు....
అంత్యక్రియల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అన్ని పార్టీలకు
సంబంధించిన నాయకులు ఆశేష ప్రజానికం ....
అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ కేంద్రమంత్రి
వేణుగోపాల చారి, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్
మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్... ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్....



అంత్యక్రియలో పాల్గొన్న ఆశేష ప్రజానీకం



అంత్యక్రియల్లో పాల్గొన్న  మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 28 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని దేగాం   మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కూతురు అనారోగ్య కారణలతో మృతి చెందడంతో ఆదివారం  అత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి,  సీనియర్ నాయకులు బంక బాబు  మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి  మాజీ ఎంపీపీ భోజరామ్ పాటిల్, కుబీర్ మండలం అధ్యక్షులు బషీర్ ఉధిన్, ముధోల్ మండలం అధ్యక్షులు రావుల గంగారెడ్డి,  మాజీ ఎంపీపీ చంద్ర కాంత్, జడే శ్రీనివాస్, దుగ్గే సందీప్, నరేందర్, ఆనంద్ రావు, ఆశేష ప్రజానీకం  అన్ని పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గురుద్వార్ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్  : పాల్గొన్న బిజెపి నాయకులు...



మాట్లాడుతున్న బిజెపి నాయకులు రావుల రామనాథ్

నిర్మల్ డిసెంబర్ 28 ( అమృత్ తెలంగాణ)నిర్మల్ గురుద్వార్ ఆధ్వర్యంలో ఆదివారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రానీనాథ్ ప్రసంగిస్తూ దేశంలో మొగలాయిలు దండయాత్ర చేస్తూ ముఖ్యంగా ఔరంగాజేబు హిందువుల మీద విచక్షణ రహితంగా అత్యాచారాలు చేస్తూ గుళ్ళు గోపురాలను కులుస్తూ హిందువులను నరకడం ప్రారంభించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ రక్షణకై ఆరోజు సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ ఔరంగజేబుకు మొగులాయిలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సందర్భంలో గురుగోవింద్ సింగ్ ను మతనీ మారిస్తే మొత్తం సిక్కులు మతం మారతారని భావించిన ఔరంగాజేబ్ అతన్ని బంధించే ప్రయత్నం చేయడంతో అతను దొరకకపోవడంతో అతని పిల్లలైనటువంటి జోరవర్ సింగ్ పతే సింగ్ లను తీసుకువచ్చి మీ తండ్రికి బదులు మీరు మతం మారుమని అడిగితే వాళ్ళు  ఒప్పుకోక పోవడంతో మా తండ్రి మాదిరిగానే మేము కూడా ధర్మరక్షణకు పాటుపడుతామని చెప్పడంతో వాళ్ళిద్దరినీ అమృత్సర్లో ప్రజల ముందు  సజీవంగా గోడ నిర్మించి హతమార్చడం జరుగుతుంది బిజెపి దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివసును పార్టీ పరంగా నిర్వహించి వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది అంతేకాకుండా కర్తార్పూర్ సాహెబ్ కారిడార్ను వందల కోట్ల రూపాయలతో నిర్మించి సిక్కుల కోసం పాకిస్తాన్లో ఉన్న గురుద్వారాలను సందర్శించే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేయడం జరిగింది పంజాబ్ లో ఉన్న సిక్కు పవిత్ర స్థలాలన్నిటిని పర్యాటక కేంద్రాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీర్చిదిద్దడం జరుగుతున్నది దేశంలో గురుద్వారాలన్నిటిలో వంట సామాగ్రికి జీఎస్టీని తగ్గించి సిక్కులను ఆదుకోవడం జరుగుతున్నది సిక్కులు హిందువులు వేరు కాకుండా అందరూ ధర్మా రక్షణ కోసం పాటుపడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షులు గురుదీప్ సింగ్ భాటియా పరంజిత్ సింగ్ బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్న గారి భూమయ్య ఆడెపు సుధాకర్ తోట సత్యనారాయణ రచ్చ మల్లేష్ పట్టణ అధ్యక్షుడు కార్తీక్ ప్రధాన కార్యదర్శి శ్రావన్ సిక్కు సోదరులు పాల్గొనడం జరిగింది

# ఆరవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు ..... పెద్ద ఎత్తున పాల్గొన్న జర్నలిస్టులు

నిర్మల్ జిల్లా డిసెంబర్28( అమృత్ తెలంగాణ)నిర్మల్ జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని కోరుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష ఆదివారానికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం డెస్క్ జర్నలిస్టులను వేరు చేసేలాతీసుకువచ్చిన 252 జీవోను రద్దు చేయాలనిజర్నలిస్టులందరినీ సమానంగా చూడాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరానికిలయన్స్ క్లబ్ నాయకులు, ఎల్ఐసి డెవలప్మెంట్ సభ్యులు,సిద్ధార్థ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు, మామడ మండల పాత్రికేయులు ,బీసీ కుల వృత్తుల సంక్షేమ సంఘం నాయకులు,నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు తమ మద్దతును తెలిపి వారి హక్కులు సాధించేంతవరకు మా మద్దతు ఉంటుందన్నారు.

# నిర్మల్ ఏఎస్పీ బాధ్యతలు స్వీకరించిన పత్తిపాక సాయికిరణ్ ఐపీఎస్




నిర్మల్ ఏఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన పత్తిక  సాయికిరణ్, ఐపీఎస్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 28 ( అమృత్ తెలంగాణ )నిర్మల్ జిల్లా నూతన ఏఎస్పీ గా పత్తిపాక సాయికిరణ్, ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్డిపిఓ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించిన నూతన ఏఎస్పీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

# సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభంజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 28( అమృత్ తెలంగాణ )ప్రజావాణి కార్యక్రమం సోమవారం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.  గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఇన్ని రోజులు వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి తిరిగిప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎవరైనా తమ సమస్యల గురించి దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే, ఈ విషయాన్ని గమనించి, కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా తమ సమస్యలపై ఫిర్యాదులను సమర్పించవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# ఆదిలాబాద్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు






గాంధీజీకి పూలమాల వేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చౌక్ లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు మార్చడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న విశిష్ట స్థానాన్ని, త్యాగాలను గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేయడం అన్యాయమని నేతలు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న ఈ ఆవిర్భావ దినోత్సవం మరింత ప్రత్యేకమైనదని, కార్యకర్తల శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

# ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు, జాతీయ జెండా ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 28 ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు కార్యకర్తలు స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగం రాజు ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డి వర్షకొండ సర్పంచ్ పోనుకంటి వెంకట్ వేములకుర్తి సర్పంచ్ రామానుజన్ అమ్మకపాటి సర్పంచ్ భాస్కర్ రెడ్డి డబ్బా ఉపసర్పంచ్ మహేష్ బిఇ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్ గడ్డం శంకర్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్ కనక జగన్ పిట్టల వంశీ రమేష్ వల్గొట్ నరేష్ పుప్పల నాగేష్ తదితరుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి.: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



మాట్లాడుతున్న అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 28: రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనిఆదేశించారు. శనివారంజగిత్యాల కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి సమీక్ష నిర్వహించిన ఆయన,వేసవికిముందే పెండింగ్ పనులనుపూర్తి చేయాలని సూచించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణకు ప్రాధాన్యమిస్తూ గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణమందుపంపిణీ చేస్తోందని,ధర్మపురి మండలంలోని నక్కలపేటలో ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిన శంక్రాపూర్ యువకులు

## యువత రాజకీయాల్లోకి రావాలి, యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్సే, యువకులే రేపటి భవిష్యత్తు - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలం శంక్రాపూర్ గ్రామానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేడు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ స్వగ్రామంలో ఈ చేరికలు జరిగాయి ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. యువకులే రేపటి భవిష్యత్తు అని, వారి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారుకాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు ఆడే గజేందర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆడే రమేష్, సురేష్, రాథోడ్ బాబూలాల్, రాథోడ్ ఇందల్, జాదవ్ దినేష్, జాదవ్ కల్యాణ్, ఆడే మహేందర్, రాథోడ్ శ్రీను, పవర్ మంగులాల్, జాదవ్ మహేష్, పవర్ నితిన్, జాదవ్ కిరణ్, పవర్ చందూలాల్, జాదవ్ శ్రీకాంత్, రాథోడ్ బాబు సింగ్, చౌహాన్ సురేష్, రాథోడ్ క్రిష్ణ, రాథోడ్ అనుకుమార్, రాథోడ్ చరణ్, చౌహాన్ రవీందర్, రాథోడ్ అంకుష్, రాథోడ్ అమర్ సింగ్, పవర్ మహేష్, జాదవ్ మధు తదితరులు ఉన్నారు ఈ యువకుల చేరికతో నేరడిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు

# ఐఎంఏ జగిత్యాల శాఖకు జాతీయ ఉత్తమ కార్యదర్శి పురస్కారం.

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 28: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) శాఖకు జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించింది. శనివారం గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఐఎంఏ జాతీయ స్థాయి సదస్సులో, ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి జాతీయ స్థాయిలో ఉత్తమ కార్యదర్శిగా ఎంపికై, ప్రతిష్ఠాత్మక ఐఎంఏ జాతీయ అధ్యక్షుల ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు. గత ఏడాది కాలంగా ఆయన చేపట్టిన కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు ఈ పురస్కారం లభించింది. ఈ గుర్తింపు జగిత్యాల ఐఎంఏ శాఖకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులో వైద్యుల సంక్షేమం, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు




చేపడతామని శాఖ నాయకత్వం తెలిపింది.

# ఇటీవల కాలంలో ప్రమోషన్ పొందిన రాళ్ల బండి రవీందర్ ను సన్మానించిన జందాపూర్ గ్రామ సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ



రాళ్ల బండి రవీందర్ ను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ బత్తుల నారాయణ మరియు సంఘం నాయకులు

జందాపూర్ గ్రామానికి చెందిన రాళ్ల బండి రవీందర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందిన మాల సంఘంఆధ్వర్యంలో రవీందర్ ను ఘనంగా సన్మానించారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో పదోన్నతులు ఇంకా రావాలని తెలియజేశారు గ్రామాల్లో ఉన్నటువంటి యువకులురాళ్ల బండిరవీందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బత్తుల గంగమ్మ నారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు

# వాడకట్టు సంఘం ఆధ్వర్యం లో పుష్యమాస గంగాస్థానం.




అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్28:చైతన్యనగర్ ఆర్యవైశ్య వడకట్టు సంగం1 సంఘ సభ్యులు ఆదివారం ఒక్కరోజు యాత్ర నిమిత్తం రెండు బస్సులలో భద్రాచలం,సమ్మక్క సారక్క,భద్రకాళి ల పుష్యమాస గంగాస్థానం కు బయలుదేరారు. ఇట్టి కార్యక్రమాన్ని మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వైలారపు రాంబాబు బస్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ ప్రధాన కార్యదర్శి ఎల్మి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ,వాడకట్టు సంఘ అధ్యక్షులు పుల్లూరి నవీన్,కోశాధికారి నరేంద్రల రవి,వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, ప్రధాన కార్యదర్శి చిటిమెల్లి శ్రీనివాస్,వాసవి గార్డెన్స్ అధ్యక్షులు కోట కిరణ్, మహిళ సంఘ అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత,శ్రీ వాసవి మాత చైతన్య నగర్ వడకట్టు సంఘ అధ్యక్షులు చీలమంతుల శివకుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గణేష్ అంతక్రియలు పూర్తి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: దేశంలోనే సంచలనం రేకెత్తించిన మావో యిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గణేష్ అంతక్రియలు స్వగ్రామమైన నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంలలో ఆదివారం ముగిసాయి. ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌం టర్ లో మృతి చెందిన సీపీఐ (మావోయిస్ట్) సెంట్రల్ కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణే ష్ పార్థివదేహాన్ని చట్టపరమైన ప్రక్రి యలు పూర్తైన అనంతరం నల్లగొం డ జిల్లా చండూరు మండలం పు ల్లెంల గ్రామానికి తరలించారు పుల్లెంల గ్రామంలో ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. పా క హనుమంతు అలియాస్ గణేష్ పార్థివదేహం స్వగ్రామానికి చేరుకో వడంతో గ్రామంలో పోలీసులు భద్ర తను కట్టుదిట్టం చేశారు. పార్థివదేహం గ్రామానికి చేరుకో గా నే భారీ సంఖ్యలో పోలీసు బలగా లు మోహరించాయి. గ్రామ ప్రవేశ మార్గాలు, ముఖ్య కూడళ్ల వద్ద క ట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేప ట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘ టనలు జరగకుండా పోలీసులు ని రంతర పర్యవేక్షణ కొనసాగించారు. భద్రతా చర్యల నడుమ గణేష్ అంత్యక్రియలకు సంబంధించిన ఏ ర్పాట్లు జరిగాయి. అంత్యక్రియలు పూర్తిగా పోలీసుల పర్యవేక్షణలోనే జరిగాయి.. పార్థివదేహా న్ని చూసేందుకు సమీప గ్రామాలనుంచి గుంపులు గుంపులుగా ప్రజ లు తరలివచ్చారు. మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు, బంధు వులు భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి స్నేహితులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. 1961లో జన్మించిన గణేష్, విద్యా ర్థి దశలో వామపక్ష భావజాలానికి ఆకర్షితుడయ్యాడు. డిగ్రీ చదువు తున్న సమయంలో రాడికల్ విద్యా ర్థి సంఘాలతో సంబంధాలు ఏర్ప డిన గణేష్ సుమారు 45 సంవత్స రాల క్రితం మావోయిస్టు ఉద్యమం లో చేరాడు.



# ధర్నాతో కార్మికుల సమస్యలు పరిష్కారం..

ఊరుకొండ :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మడలం ఊరుకొండ పేట శివారులో గల సూర్యలత స్పిన్నింగ్ మిల్ లో కార్మికుల కష్టానికి తగిన వేతనం ఇవ్వడం లేదని.. కార్మికులు శనివారం సాయంత్రం నుండి కాటన్ మిల్ ముందూ చేపట్టిన ధర్నా ఆదివారం సైతం యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా కాటన్ మిల్లులో పనిచేసే కార్మికులు వేతనాలు పెంచాలి, స్పిన్నింగ్ మిల్ ఒక వర్కర్ కి మూడు సైడ్లు మాత్రమే ఇవ్వాలి, పని భారం తగ్గించాలి, సూపర్వైజర్లు, ఇన్చార్జీలు మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా మాట్లాడడం.. ప్రవర్తించడం మానేయాలని.. మహిళలకు మహిళ సూపర్వైజర్లనే నియమించాలని, మినరల్ వాటర్ కు ఒక్కో కార్మికుల దగ్గర 50 రూపాయల చొప్పున వసూలు చేయడం నిలిపివేయాలని, కాటన్ మిల్లులో మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని, ప్రతి కార్మికుడికి పివి, ఆటో కోనర్ లలో 40 డ్రమ్స్ ఇవ్వాలని, డ్యూటీ తో పాటు అదనంగా చేసిన పనికి డబ్బులు చెల్లించడం లేదని.. ఓటి చేసినప్పటికీ ప్లే సిప్ లో నమోదు చేయడం లేదని.. ఓటి సైతం ప్లేసిప్ లో జమ చేయాలని, 8 గంటల ఓటీ చేసినప్పటికీ డబల్ వేతనం చెల్లించడం లేదని.. ఆల్ ప్రిపరేటరీ డ్రాయింగ్ మిషన్ ఎల్డిటి ఎల్ డి టు మిషన్లు ఒక్కరికి రెండు మిషన్లు ఆర్ఎస్ బి మిషన్లు ఒక్కరికి మూడు మిషన్లు ఇవ్వాలని, ఓటీ చేసే కార్మికులకు టిఫిన్ కూపన్లు ఇవ్వాలని, కాటన్ మిల్లులో ప్రతి మిషన్ లో హై స్పీడ్ తగ్గించాలని, కార్మికునికి కార్మికులకు కార్మికులకు ప్రత్యేకంగా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి.. ప్రాథమిక ఆరోగ్య నిమిత్తం అత్యవసర అంబులెన్స్ మరియు వైద్య సదుపాయాలు లేవని వెంటనే తమ డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించాలని



చేపట్టిన ధర్నాకు యాజమాన్యం జిఎండి మహేందర్ సింగ్ అగర్వాల్ కార్మికుల వద్దకు వచ్చి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తమ కాటన్ మిల్లులో పనిచేసే కార్మికులు మాకు దేవుళ్ళతో సమానమని.. కార్మికులకు ఎలాంటి కష్టాలు రాకుండా ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని.. కార్మికులు చేసిన ప్రతి డిమాండ్ ను 2026 జనవరి నెల నుండి అమలయ్యేల అన్ని విధాల చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమింప చేశారు. అంతకుముందు కార్మికులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా పలువురు ప్రజా ప్రతినిధులు.. వివిధ కార్మిక సంఘాల నాయకులు.. ప్రజా సంఘాల నాయకులు.. కుల సంఘాల నాయకులు.. పెద్ద ఎత్తున పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. కార్మికుల డిమాండ్లను యాజమాన్యానికి వివరించేందుకు కార్మికులకు మరియు యాజమాన్యానికి వారధిగా నిలబడి చర్చలు కొనసాగించడంతో.. సానుకూలంగా స్పందించిన యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులందరూ శాంతించారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, సర్పంచ్ జర్పులావత్ రమేష్ నాయక్, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు మణికంఠ, మాజీ సర్పంచులు మేకల శ్రీనివాసులు, నాగోజి, అమరచింతల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వీరస్వామి, కానుగుల జంగయ్య, ఉప సర్పంచ్ రేపని శ్రీను, జనరల్ మేనేజర్ రమణారెడ్డి, పి ఓ రామంజన్ రెడ్డి, నాయకులు అజహార్, ప్రవీణ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సహదేవ్, స్థానిక ఎస్సై కృష్ణదేవ, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# స్వాతంత్రం తేవడానికి పుట్టిన పార్టీ కాంగ్రెస్

వనపర్తి :అమృత్ తెలంగాణ: స్వాతంత్రానికి పూర్వం 30 కోట్ల భారత జనాభా కలిగిన దేశానికి స్వాతంత్రం తేవడానికి పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొత్త కాపు శేషనా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొత్త కాపు శివసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ విధంగా ఆనాడు 30 కోట్ల జనాభాకు తినడానికి సరిగ్గా తిండి కూడా లేదు అని అని వారు మాట్లాడారు. కానీ నేడు 130 కోట్ల భారత జనాభా చెంత డెవలప్డ్ కంట్రీగా వెలుగొందుతుందన్నారు. అంటే ఎయిర్ పిన్ నుంచి ఏరోప్లేన్ దాకా మన దేశంలో తయారవుతున్నాయంటే అది ఆనాడు కాంగ్రెస్ ప్రధానమంత్రి చేసిన ఘనతనే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు దేశ సమగ్రతను, ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అజరామరమని కొనియాడారు. 140 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. 140 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, దేశ అభివృద్ధిలో ప్రజా సంక్షేమంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. అదే స్ఫూర్తితో వనపర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరం కలిసి కట్టుగాపని చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం (ప్రజా ప్రభుత్వం) ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి,మధు గౌడ్,మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనపర్తి :అమృత్ తెలంగాణ: పానగల్ మండలం మాందాపూర్ గ్రామంలోని జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ లో 2008?09 ఎస్ ఎస్ సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (గెట్ టుగెదర్) ఇటీవల అత్యంత ఉత్సాహభరితంగా, ఆహ్లాదకర వాతావరణంలో ఆదివారం నిర్వహించుకున్నారు. ఎన్నో సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ తమ విద్యాభ్యాసానికి నాంది పలికిన పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు బాల్యస్మృతులను, పాఠశాల జీవితం ఇచ్చిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు మేఘారెడ్డి, అయ్యప్ప రెడ్డి, మంజుల ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మార్గదర్శక మైన సందేశాలు అందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో పాఠశాల పాత్ర అత్యంత కీలకమని, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలు స్కూల్ రోజుల నుంచే రూపుదిద్దుకుంటాయని తెలిపారు. పూర్వ విద్యార్థులు ఈ స్థాయికి చేరుకోవడాన్ని చూసి తమకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ గెట్ టుగెదర్ కార్యక్రమానికి సాయిలీల అధ్యక్షత వహించారు.


ఆమె తన అధ్యక్ష ప్రసంగంలో మాందాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ తమ జీవితాల్లో ఒక మలుపు తిప్పిన కేంద్రంగా నిలిచిందని, ఇక్కడ పొందిన విద్య, ఉపాధ్యాయుల ఆత్మీయత, సహచరులతో ఏర్పడిన స్నేహబంధాలే తమ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదిగా మారాయని అన్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు పూర్వ విద్యార్థుల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, విద్యార్థినులు తమ స్కూల్ జీవితంలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. తరగతి గదుల్లో జరిగిన సరదా సంఘటనలు, ఆటల మైదానంలో గడిపిన క్షణాలు, పరీక్షల ఒత్తిడిలో ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం వంటి విషయాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పలువురు విద్యార్థులు తమ జీవితాల్లో స్థిరపడటానికి ఈ పాఠశాలే బలమైన పునాది వేసిందని వెల్లడించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా పరస్పర సంబంధాలను కొనసాగించడంతో పాటు, తమ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, విద్యా సహాయం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు.

మొత్తంగా ఈ గెట్ టుగెదర్ కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహం, ఐక్యత, బాధ్యతా భావాన్ని మరింత బలోపేతం చేస్తూ విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివుడు, కల్పన, మహర్షి, రామ్మూర్తి, పరశురాములు, మల్లేష్, మాధురీలత , హరిత, బాబ్యానాయక్, రమాదేవి, డి. మాధవి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.





# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,

# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com